బృందావనము

(ఖండ కావ్యము)

శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు

(అన్నిహక్కులు గ్రంథకర్తగారివి)

పబ్లిషర్సు :

ఎ. వి. రాం అండ్ కో., నర్సాపురం.

సోల్ సెల్లింగు ఏజంట్సు :

ప్రభాత్ అండ్ కో., పాలకొల్లు, బెజవాడ.

బుక్ సెల్లర్సు అండ్ స్టేషనర్సు

వెల రు. 1—0—0

బృందావనము

(ఖండ కావ్యము)

శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు

(అశ్రు కావ్యము గ్రంథకర్తగారిది)

పబ్లిషర్సు:

ఏ. వి. రాం అండ్ కో., నర్సాపురం.

సోల్ సెల్లింగు ఏజంట్సు:

ప్రభాత్ అండ్ కో., పాలకొల్లు, బెజవాడ.

బుక్ సెల్లర్సు అండ్ స్టేషనర్సు.

వెల రు. 1—0—0

పీఠిక

శ్లో॥ శ్రీమత్సుధార్ణవే రత్నద్వీపే మాణిక్యమందిరే
రత్నసింహాసనాసీనాం హృదికామేశ్వరీం భజే.

మచ్ఛ్రేయోభిలాషులకోరికపై నిబృందావనమను పేరట నావిరచితములనుండి కొన్ని గుచ్ఛములగూర్చియున్నాను. ఇందు "ప్రణయలీల"లో మొదటిపద్యమును తుది ద్విపదలో నార కొంచెమును మాత్రము "రుబాయతు" లోని భావము, పత్రికాదుల ననుసరించి వ్రాయబడినవి చాటువులు. అక్కడక్కడ గొన్నిపదములు జనులవాడుకనుబట్టి ప్రయోగింపఁబడినవి.

ఇట్లు
తిరుపతివేంకటేశ్వర శిష్యపరమాణువు
మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి

శ్రీవేంకటేశ్వరాయ నమః

బ్రహ్మశ్రీ గోవిందరాజు వేంకటసుబ్బారావుగారం

దీర్ఘాయురారోగ్యైశ్వర్యశాంతిపథముల నిరచయితకును తత్సంతానమునకును ప్రసాదించుటకునై మత్స్వామి వేంకటేశ్వరుని భాసములకు నివాళించుచున్నాను.

గోవిందరాజు వేంకటసుబ్బారావు

అభిప్రాయములు

శ్రీమత్పరదేవతాయై నమః.

కడియము
శు. గో. జి.
20—11—37.

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు

బృందావనము

అనెడి యీఖండకావ్యములసంపుటము చి. మాధవపెద్ది బుచ్చిసుందరరామయ్యచే రచింపఁబడినది. ఇతఁడు సుమారు ఇరువదియైదేండ్లకు పూర్వము నాయొద్ద కొన్నాళ్లు మాఘకావ్యమును కౌముదియుఁ జదువుకొనుటకు వచ్చినాఁడు. మాదంపతులయందు కేవలము కన్నతల్లిదండ్రులకన్నను అధికభక్తిగానుండి చదివికొన్నాఁడు. కాని అతనికితోఁచినట్లు చదువుటయేకాని నాయేర్పాటునుబట్టి చదువువాఁడుకాఁడు. ఇతనికప్పటికే తెలుఁగులో మంచి కవితాధారయుండెడిది. ఎట్లో కొంత కౌముదియు మాఘములో కొంతవఱకును నేర్చినాఁడు. ఇతనిచదువు గానముతో మిళితముగ నేయుండును గాని నాకు జ్ఞప్తివలెనే యితనికి నాదనామక్రియ అనెడి రాగముమీఁద నభిమానమెక్కువ. ఆకారణమువలన నాకు శిష్యుఁడైకూడ నాచదువుధోరణి యితరశిష్యులతో పాటుగా నీతఁడనుకరించువాఁడుకాఁడు. ఇతనిచదువుఫక్కీ మిక్కిలి శ్రావ్యముగానుండును. కవిత్వము కేవలము క్రొత్తపోకడలతో నెంతో

భవ్యముగానుండును. ఒకరిద్రోహమునకు కీర్తిగా లేఖినిని నడువని వాఁడగుటచే నితనికవితకు గ్రంథచౌర్యదోషము లేశమును తగులదు. ప్రస్తుతమాంధ్ర భాషలోఁ జేరి వాడఁబడుచున్న నానా భాషాపదము లితనికవిత్వములో నెన్నో యుండును. పూర్వ కవులందఱును వారివారికాలమునకు వాడుకలోనున్న ఆయా యితరభాషాపదములను అంతో యింతో గ్రహించినవారే. ఈ పుస్తకము విద్యార్థులకు పఠనీయముగా విద్యాశాఖాధికారులు తప్పక సైకొందురని నాదృఢవిశ్వాసము. ఒకరిశిఫారసుతో దీని కవసరముండదు. ఈకవిత్వసారస్యమట్టిది. తన్మయత్వము సర్వత్ర కవికి స్ఫురించుచుండును. భగవంతుఁడీకవికిఁ జిరాయురారోగ్యై శ్వర్యములననుగ్రహించునట్లాశీర్వదించుచు దీని ముగింతును.

చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి,
శతావధాని.

శ్రీరస్తు

శ్రీమన్మహామహోపాధ్యాయ కళాప్రపూర్ణ కవిసార్వభౌమ ఆంధ్రవ్యాస అభినవ శ్రీనాథాది బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

శ్రీ మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు రచించిన "బృందావన"మను ఖండకావ్యములోఁ గొన్ని పద్యములు కవిగారే శ్రావ్యముగాఁ జదివి వినిపించినారు. నాకాపద్యములు హృద్యములై శ్రవణానందము గలిగించినవి. చక్కని మృదు పదములతో మధురమధురముగా నాపద్యములు చెప్పఁబడి యెట్టివారి మనంబులనైన గఱఁగింపఁగలవని నానమ్మకము.

“ఆలోచనామృత”మను నా నుడివిడనాడి “ఆపాతమధుర” మనక గీతార్థమును బొందుచున్నవని త్రికరణశుద్ధిగాఁ జెప్పఁగలను. ఇప్పటివారు వ్రాయు ఖండకావ్యములకన్న వీరి యీ ఖండకావ్యము వేయిరెట్లతిశయించుచున్నదని నా యభిప్రాయము. వీరు చిరాయురారోగ్యములుగలిగి యిట్టి లెన్నో కావ్యములువ్రాసి లోకము నానందింపఁ జేయుదురుగాక యని పరమేశ్వరుని బ్రార్థించుచున్నాను.

రాజమండ్రి,
20—11—37.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు

శ్రీ వేదమూర్తులైన బ్రహ్మశ్రీ మాధవపెద్ది బుచ్చిసుందర రామశాస్త్రిగారు రచించిన “శారద, సతీస్మృతి” మొదలగు గ్రంథములలో పద్యములను మఱికొన్నిచాటు ధారాపద్యములను నేటియుదయమున వారు చదువగ విని పరమానందము నొందితిని. కవనము ద్రాక్షాపాకమై ధారాశుద్ధిగల్గి ప్రసాద గుణముగల్గి హృదయంగమముగనున్నది. ప్రతిపద్యము రసాస్పదము. ప్రతిభావము గంభీరము. ప్రతికల్పనము మనోహరము. పరమేశ్వరుడు వీరికి దీర్ఘాయురారోగ్యములిచ్చి సారస్వతసేవ చేయించుగాక !

రాజమహేంద్రవరము,
21—11—37.

చిలకమర్తి లక్ష్మీనరసింహము

శ్రీ పరదేవతాయై నమః

బృందావనము

ప్రార్థనము

మ. పరిమాణింప నశక్యమైనది భవత్ప్రాబల్య మీవిశ్వగో
చరమే కాని యమోఘమైనవి భవత్సంకల్పముల్, ప్రేమలోఁ
బరమస్థాన మలంకరించినది నీసత్యస్వరూపంబు, మే
మెఱుఁగంజాలుదుమే! భవన్మహిమ తండ్రీ, ఆర్తరక్షామణీ!

మ. అదిగో! అప్పటియాదికాలమున నీవా మానిరాణ్మండలీ
హృదయస్థానమలంకరించి ప్రతితంత్రీసూక్ష్మసూక్ష్మాణువుల్
గదలన్ నాటి కొనర్చినాఁడవట వీణాబ్రహ్మగానంబు మా
కెదియేదీ యొకసారి మావగదె తండ్రీ, దానిమాధుర్యమున్.

శా. ఆ వీణాస్వరమాధురిం దవిలి దివ్యాబ్దంబు లెన్నేని కా
యీవిశ్వంబు సమస్తమున్ మఱచి యుండే లీనులైనట్లు మా
కేవేదంబు వచింప నయ్యెదియు నీవే కావె, ఏలయ్య మా
కీవా భాగ్యము వారె నీకైనవారే! మేము కామైతిమే!

మ. తనయుచ్ఛ్వాసము హంసలాగు హృదయస్థానంబునన్
నిల్పి యు
ల్లన జోకొట్టుచు నిద్రఁబుచ్చునటు లాలాపించు సంగీతని
స్వనమాధుర్యము గ్రోలి కేవలము జీవన్ముక్తుడై పోక యెం
దునకో మానవుడార కేఁగదపుచుండున్ గాలమాత్మేశ్వరా!

మ. నరుఁడో! కొంత మనంబునిల్పి తనకంటన్ బావకున్ మధ్య ని
వ్వరిముల్లంతటి సూక్ష్మరంధ్రమున నాత్మజ్యోతియై
యున్న నిన్
బరమాత్మున్ గనలేక శుక్తిరజతభ్రాంతిప్రవిష్టాత్ముఁడై
యురకే గ్రంథము గ్రంథమున్ దిరుగవేయున్ దండ్రి
విశ్వేశ్వరా!

మ. నిరహంకారము, నిర్మమత్వమును, తండ్రీ, నిత్యనైమిత్తికా
చరణస్ఫూర్తియు, శాంతి దాంతియు, యదృచ్ఛాలాభ
సంతుష్టి, నీ
చరణధ్యాన సమాధు, లన్నవెకదా! 'సత్యం శివం సుందరం
పరమం' బైన భవత్పదంబునకు సోపానంబు లాత్మేశ్వరా!

తనయందుండినయట్టి యష్టదళపద్మం బష్టభార్యాసమూ
హముగా నిన్ బరమాత్ముఁ గృష్ణునిగ దేహద్వారకన్ నారదా
ది మహర్షుల్ మును నిర్వికల్పకసమాధిన్ గేళిగావించి ని
త్యమునుం జెందరె యద్వితీయమగు నాత్మానందమాత్మేశ్వరా!

మ. నిరతంబున్ దనలోపలం గలత్రివేణీ సంగమంబందునం
బరమస్నాన మొనర్చి భక్తి మదిరాపానంబు గావించి యాం
తరహంసాత్మకమైన నీప్రణవనాద బ్రహ్మమ్ముం జెంది, మా
యురె, మా నారదుఁ డెంత ముగ్ధుఁ డయినాఁడో నాఁడు
విశ్వేశ్వరా!

మ. కలకాలంబును కాపురంబునకు సౌఖ్యస్వర్గ మాహార మ
ష్టలితానందరసంబు, క్రమ్మఁ జిదాకాశం బధిష్ఠింపఁ గుం

పతిసిపత్రసువర్ణపుష్పకవిమానం బెంత ధన్యాత్ములో !
అల యింద్రాదిసురల్ మహామహులు నీ యాత్మీయము
లాత్మేశ్వరా !

తే. గీ. వచ్చి యొకసారి నా ప్రాణవాయువునను
హృదయవేణువు నూదిపోయెదవె కృష్ణ !
ఆత్మబృందావనంబు నీయాగమమున
కెదురెదురు చూచుచున్నదోయీ, మహాత్మ !

తే. గీ. యమునయే గాక దేహప్రయాగయందు
గంగయు సరస్వతియుఁ గూడఁ గలవుగాన
నా త్రివేణీ జలక్రీడ నాచరింతె ?
నాడికారూప గోపీజనంబు గూడి.

తే. గీ. బాలకృష్ణుఁడవై నాదు ప్రకృతి శ్రుతిని
వేణుగానంబు సేకీభవింపఁజేయు
ననుసరించు మృదంగ మన్నటు త్రివేణి
ఘుమఘుమార్భటి శబ్దంబు గొలుపుకొనుచు.

'శారద' నుండి

శారద వనవిహారము

అదిరొక పూలతోఁట సమయంబరుణోదయ మల్లమల్లెపూఁ
బొదకడఁ బైడిగుమ్మటము పోల్కి-నిలంబడి యల్లనల్లనన్
గదలుచుఁ బువ్వుపువ్వుకవగాలికి మోహనృత్యమాడు నా
ప్పిదమును గాంచుకన్నిదెస వేయుదయించుక సేవుచూపులన్.

చ. అరయుచుఁ బాలయందము నోహారముగా నటించెడి
మామతో
దారసైన నన్నెనటుఁ బక తుమ్మెద ఱెక్కలవంటి తేఁటమూఁ
గురులెగసత్రిక్కొంచుఁ గొనగోఘల ముద్దులు మూటగట్టి న
వ్వులుతుకఁజేయుచాల్చి విలసిల్లును శారదయన్ సువర్ణముల్.

చ. మడచినపుస్తకంబువలె మాపుల నెజ్జయినన్ బరుండి క
న్మూయుచు నలంగునో నవయునో జడపూవులటంచు నాడుచూ
పెడుపుప్రకంటుఁబద్దఁ గడు బెగ్గిలి బిక్కమొగంబు పైచు నె
వ్వైడఁగను నామెపూవు లొకయెత్తుగఁ బ్రాణము లొక్క
యెత్తుగన్.

చ. అలవిరిమాలా, విచ్చినాగ కా ననుఱెక్కలతోడ నాగుబ్రా
వ్వరి నతిత్రుష్ణ, దానఁ బ్రభవించి గుబుక్కున తావితీవితై
మరులుగడించి లోకము నమస్తము పుష్పమయంబెయైనమం
దరము యెంతయొప్పునో గదా, యని యూహింతలంచు
మాటికిన్.

చ. విరిసినపుష్పపుష్పవనము వెల్గుచు మానసమున్ గరంచు నీ
శ్వరకళ నుష్పతిల్లెడు ప్రసన్నత కెంతయు మోహముగ్ధయై
మఱిమఱిఁ జూచిమాచి కనుప్రామ్పడి యొక్కొకవేళఁ
దన్మొఁదా
మఱచుచు మానవల్క దొకమాత్రముగా నలుగత్తి
పిల్చినన్.

చ. అదిగో! లతావితానముల కావలఁ గప్పుని పూఁతపిందెలన్
విరిసెడి మావికొవి గనుబింపుచు నొక్కలతాంగి రావె శా
రద యని పిల్చినంత మనరాజనిభానన వచ్చుచుంటి నే
నిదె యని పాగెదన్ మనము నేఁడ సమ్మ్యదకున్ మనో
గతిన్.

చ. అలఁతిగ వంచి కేఁతనదు మంటియుమంటనిరీతిఁ గోమలాం
గ్రుల నిలమోపుచున్ నడచు క్రొత్త యొయారముతోడఁ
బూవుదీ
వల ఫలవృక్షవాటికలపైనఁ గటాక్షసుధాతుషారమున్
జిలికెడు కన్నెచిన్నె దరిసించినఁ గన్నులపండువయ్యెడిన్.

మ. అలనాలోలసమీరలాలనల విస్ఫారంగమన్నట్టి మొ
గ్గలమం దీయని తేనెబుగ్గలకు భృంగశ్రేణు లుత్కంఠతోఁ
గొలువుల్ దీర్చు లతాగృహంబునఁ జతుష్కోణాకృతిన్ వన్నెవ
న్నెలరాల్ మల్చి యమర్చినట్టి యొకతిన్నెన్ వారలాసీనలై.

చ. సురభిళమందమారుతకిశోరకరీత వనీలతాగృహాం
తర నవపల్లవస్థగిత ధాళధళీకశిలావితర్దికా
పరిసరనిస్వన ద్విమదబంభరకోకిలకీరశారికా
స్వర మధురామృతశ్రవణపారణసౌఖ్యరసైకలోలలై.

చ. పొడవెడు మొల్కలం గుఱించి పూచెడు వృక్షములన్
గుఱించి ప్రా
కెడుపటుతీవ క్రొన్ననలఁ గెంజివురాకులఁ గూర్చి ముచ్చటల్
నడిపిన మీఁదఁ గన్నెవధనంబునఁ జూడ్కి నిగుడ్చి యొది యో
నుడువగ నుండె విందమలనూత్నవధూమణివాక్యధోరణిన్.

శారద [illegible]హారము శ్రీ వేమన

చ. సిరిగలయింటఁబుట్టి ఘనకీర్తిప్రసూనము గన్నతేనెఁగ నెట్టివో
మెఱుఁగనిరీతి వర్ధిలు నదృష్టముఁగూర్చ్చె పెసోకె దివ్యసుం
దరతరమైన యీయుపవనంబును గూడ ననుగ్రహించె నీ
శ్వరుఁడు, సహోదరీ, భాగదశక్యమొ, నాని దయా
ప్రపూర్ణతన్ !

తే. గీ. సంస్కృతాంధ్రంబులను పరిశ్రమ మొకింత
సలిపియుంటివి గద ముఖ్యంబు లగు నె
దైవపరమైనయట్టి పద్యము ల వేని
చదివెదే శారదా ! రాగసరణి ననఁగ.

తే. గీ. చిఱునగవు వెన్నెలను మోవి చివరు నుంత
మిలమిలయనంగఁ గంఠంబు మేళవించి
ప్రకృతి యను శ్రుతి సంసిద్ధపడఁ బఠింపఁ
గిమ్మనకయుండి మన మాలకింపవలయు.

శా. భక్తత్రాణపరాయణాయ భవతాపఘ్నాయ వేదత్రయీ
ముక్తాహారవిభూషితాయ కరుణాపూర్ణస్వరూపాయ దు
ర్వ్యక్తిచ్ఛేదక తారకప్రణవపీఠారూఢతాభోగ సం
యుక్తాధ్యాత్మికరాజ్యపాలనమహోద్యోగాయ
తుభ్యం నమః.

మ. పరిశుద్ధంబయి యద్వితీయమయి సర్వవ్యాప్తమై నిత్యమై
నిరవద్యంబయి నిర్వికారమయి మౌనివ్రాతచేతస్సరో
వరహంసంబయి కోటికోట్యరుణభాస్వద్దీప్తిధారావళీ
పరిపూర్ణంబు మహామహంబగు పరబ్రహ్మంబు మమ్మేలుతన్.

మ. యమునాసింహాంబు యశోదపట్టి నవనీతాహారి కంసారి కెం
 పెదవిన్ బిల్లనగ్రోవిఁ జేర్చి తులసీబృందావనక్షోణిలో
 మృదుగీతామృతవర్షముం గురియు నా శ్రీకృష్ణమేఘంబు నా
హృదయాకాశమున గ్రమ్మి శోకబహుళగ్రీష్మాతపం బాపుతన్

మ. కరుణాబ్ధీ! హృదయాబ్జపీఠమున నీకల్యాణరూపంబు సు
 స్థిరముం జేసి తరింపగా నొకశుభాశీర్వాద మాసించి నీ
 చరణప్రాంతమునన్ శిరంబునిచి తృష్ణావ్యాకులత్వంబులన్
 బరిఘోషించెద నెట్లు తప్పుకొనిపోవన్ నేర్తువో చూచెదన్!

మ. శ్రమ లెన్నో విఫలంబులై చనియెనో స్వామీ!
 మదీయ ప్రయ
త్నములెల్లన్ ఫలియింపలేదు, జగదంతర్యామి! యీయొక్క జ
 న్మమునం దీనరమాత్రజీవనములోనన్ మాటికిన్ సంభ్రమ
భ్రమలం గొల్పెడు నీరహస్స్పృహల పూర్ణత్వంబు సిద్ధించునే!

మ. నిరతంబున్ జరనూతనుండవయి తండ్రీ! నీయెడన్ భక్తిబం
 ధురతావారి హృదంతరాళములయందున్ నూత్న
 నూత్నంబుగాఁ
 బరగన్ జేసి స్వయంప్రకాశత లయింపన్ జేసి యవ్వారలన్
 మరలన్ సృష్టి యొనర్చువే! తిరిగి సంహారంబు గావింపఁగన్.

తెలుపన్ నేర్తువ యొక్కజీవనమునందే నన్ను నీవెన్నిమా
ఱులు సృష్టించి లయింపఁ జేసితివొ కారుణ్యాంబుధీ! యింకఁ గా
వలెనన్నన్ మఱియున్ మఱిన్ మఱి లయింపం జేసి సృష్టించి కే
ళలమున్ నీకనుసన్నలన్ మెలఁగుశేవన్ దిద్దుకొమ్మా ప్రభూ!

శారద వనవిహారము

మ. సిరులున్ లేములు కష్టముల్ సుఖములున్ చింతల్
మహోత్సాహముల్
మరణంబుల్ జననంబులన్నియును యుష్మన్మంగళో
ద్దేశమున్
నెఱవేర్పందగు సాధనంబులని మాకింబోలి భావించు నా
పురుషుం డాతఁడె బంధముక్తుఁడు స్వయంభూ! నిర్వికార
ప్రభూ!

మ. పరిపాలింపుమనందు నెల్లపుడు యావద్విశ్వవిహారివిష్ణు
త్తరప వ్యాపారరీతిఁ జెల్లెడి మహాత్మా! నీ శుభోద్దేశ ము
త్తెఱఁగో మేము గ్రహింపఁజాలక మహార్తిన్
మ్రగ్గుచున్నాము త
త్పరమార్థగ్రహణైకపాటవము మహాస్వామీ! కటాక్షింపుమా!

సీ. పసిపాపయగు వాని పాలబుగ్గలపైని
నివ్వటిల్లెడు మొలకనవ్వుకన్న
అరుణోదయమున విప్పారి తుమ్మెద కాలు
మోపకుండిన తమ్మిపూవుకన్న
ఉపఘాటిన తెంచు నోరుగాలికినైన
కలఁగని మణిదీపకలికకన్న
ఆకైన సుంత యల్లాడకుండు నిశీథ
సమయమందలి సరోజలముకన్న

తే. గీ. నిర్మలముఁ గోమలంబును నిశ్చలంబు
శాంతిమయమైన యట్టి సుస్వాంతపీఠి

సమరసీమఁ బ్రజానుమియ్యవె యమేయ!
అద్వయా! అనంత! ఆదిమధ్యాంతరహిత!

తే. గీ. ఇపుడు మనమున్న యీలతాగృహసమీప
కదళికలమధ్యమున్న దల్లదిగో! చూడు,
శిల్పనైపుణితో నింతచెలువుతోడ
సత్కిసాఫల్యమునుజూడ నలరు నేఁడు.

తే. గీ. ప్రాచ్యపాశ్చాత్యరచనల బహుళవర్ణ
సంకలనసామరస్యవిస్తరమనోజ్ఞ
కాంతిపూరంబుతోడ నాకాశవీధి
కెటులనెదురొక్కఁడినో కంటివే! గృహంబు.

తే. గీ. తాదృశంబగు దివ్యసౌధంబునందు
ననుఁగుఁబ్రేయసితో జీవయాత్రనడపు
హాయిగా నొక్కరసభోగి యగ్రవర్ణ
నందనోద్యానభాగమందారశాఖి.

తే. గీ. పరులకన నొకదివ్యమందిరముగాని
యాతనికి భూతలస్వర్గ మాగృహంబు
మదిగణించెడు ప్రియసతీమధుర మధుర
సరససల్లాపబహుళప్రసక్తికతన.

తే. గీ. వయసునలువదికొకవాసి, వాసి నేటి
తెలుఁగునాటకిఁ దళుకుము త్రెంపుఁజేయు,
పేరురఘునాథశాస్త్రి, తత్ప్రియతనూజ
లిచటిచిన్నారిపొన్నారియుగళబోండ్లు.

చ. లలితసరోజరాజసమలంకృతగాంగఝురీదరీదరీ
మలలహరీధురీణ పవమానకిశోరవికీర్యమాణ త
జ్జలకణరేఖికాగ్రహణ సౌఖ్యరసాస్పద వాక్యచాతురీ
విలసితుఁడంచుఁ బండితులు వేయివిధంబుల మెత్తురాతనిన్.

మ. అతిగంభీరమనస్వి, దేశహితచర్యాభ్యాసి, పూర్ణాంధ్రసం
స్కృతపారజ్ఞుఁడు, నవ్యభారతవిపంచీ లోకకల్యాణభా
షితతంత్రీ పరిముక్తసార్వజనికస్వచ్ఛారవామోదు, త
త్ప్రతి సంపన్నగృహస్థు తత్ప్రతిష్ఠతంత్రవ్యక్తి శేఁడెందములన్.

సీ. సతికి నాతనిబజ్జ జాణప్రాపుల సెజ్జ
అతిథికాతనిదృష్టి యమృతవృష్టి
సభకు నాతఁడొసంగు పర్వ చందనచర్చ
శ్రోతకాతనిమాట సూటిబాట
నిఖిలవేదవాలిసన్నిధి వానిసన్నిధి
వాసికిందీవి యువ్వానియీవి
అనుయాయులకు వానియండ బంగరుకొండ
కలబంధులకు వాని కలిమి బలిమి

తే. గీ. విరుచుస్నేహవాత్సల్యనిశ్చలత్వ
జీవకారుణ్యలావణ్యచిహ్నములకు
నలవిపడసంబు సదనంబు నతని మతని
పూర్వభవసంచితాగణ్యపుణ్యమేమొ !

'శారద' నుండి

శారదాకృష్ణుల అనురాగము

సీ. కమలనా మేద రెండవమెట్టునను నిల్చి
లక్షింప నాతపలక్ష్మియనఁగ
చెరియలోతరి నుండి తెరలించుకొని పైకి
ప్రాకెడు నైలమేటి పొంగనంగ
అతిశాంతమ్మైన జీవితమునం దెలిపా
వని యొకానేక సుఖస్వప్నమనఁగ
అరయుచున్న కొలంది నతిశయిల్లుచుఁ గాని
కడముట్టదని మహాకాంక్షయనఁగ

తే. గీ. కనులు మిఱుమిట్లు గొలుపుచు కడుఁ బ్రసన్న
మగుచు 'కమనీయము' మనోహరమునైన
తన సతి యౌవనపుఁ దళ్కు తళుకనతండు
కనుచుఁ గనుచున మోహముగ్ధత వహించు.

సీ. కడుఁ జిన్ని పువ్వారగపుఁ గట్టడపుదిద్దు
లన్ ప్రేలు రవల లోలకులతోడ
నెమలిపింఛంబు వన్నియ వచ్చుపొదిగిన
కడ వ్రేల ముద్దుటుంగరముతోడ
ఎదనెడఁ గెంపు తెల్లదనాల్ ప్రసరింపు
మణు లమర్చిన కంఠహారాలతోడ
చిఱుతగజ్జెల మ్రోతఁ జెవికిఁ బండువొనర్చు
మేలిబంగరు మొలనూలితోడ

తే. గీ. జాజిపూఁదీగెగాజుల జరలతోడ
రకరకపుఁ జీనిచీనాంబరములతోడ
ముగ్ధమోహనలావణ్యమూర్తితోడఁ
కెజరిలు నానిసతి రతిదేవిజాడ.

తే. గీ. కలకలన్ నవ్వునటులుండు కన్నులెత్తి
నిష్కలుషితాంతరంగంబు నీడఁజూపు
మోహనపవిత్రశీతలజ్యోతిఁ బఱపి
పాతకినినైన నామె 'పునీతుఁ'జేయు.

తే. గీ. పలుకుపలుకునఁ బూఁదేనె చిలుకుమోవిఁ
బలువరుస ముత్తెములకాంతిఁ బదిలపఱచి
తనప్రియుఁడు గన్నులం గప్పికొనఁగ నామె
ముచ్చటలనాడు ముద్దులుమూటగట్టి.

తే. గీ. అడుగిడినయప్పుడెల్ల జవ్వాదుచుండఁ
పిడికిట నడంగియడగని వేదనదుము
విభునికడ కామె యరుదెంచి వెడలుపోయుల
కనుబెపో కంటిలోఁ బూవ గలఫలమ్ము.

తే. గీ. కౌసమరాయుంచనదలోని కులుకు, కన్న
తల్లి నదిలోని నిండునిబ్బరపుటొఱపు,
గున్ననదిలోనితేవి, యప్పుప్పుఁగూడి
కదలినప్పుడెల్ల మనకు సాక్షాత్కరించు.

తే. గీ. సజలజలధరకోమలశ్యామసుంద
రంబులై మోముపైవ్రాలి రవ్వగాలిఁ

జెవడుచిన్నారినాకుఁల చిన్నికుసుమ
దిద్దునప్పు డామె యెంతయు ముద్దుగురియుఁ

తే. గీ. పొన్నపువ్వువన్నె లేఁయొండపాడఁ గపోల
దర్పణాస్వేదబిందుముక్తాఫలంబు
లొప్పులొలుకంగ నామె యొక్కొక్కవేళ
నుపవనీసేవనల్పు నేత్రోత్సవముగ.

సీ. జలకమాడినవెన్నెలయుంచుమీఁది తడియొత్తి
జడయల్లి కూరక జాఱవిడిచి
నిలువుపాపట దిద్ది నెలవంక యరవంక
నటువిచ్చుపువ్వుముంజడలమర్చి
జలతారుపూలతీవలజిల్గుపనిసేత
గల యారుపచ్చని గౌనుదొడిగి
కుటుసంబువలె ముద్దుగొలుపు కన్నునియున్న
మలుప నీటుగ వలెవాటు వేసి

తే. గీ. చిన్నిదముమున కటునిటు చివురుచేతు
లల్లితి యున్నత్తు విలువంపుగలుగ మోపి
వడివడిగ నామె యొక్కొక్క మొదను వచ్చి
వలుకరింపను జరిమేను పులకరింప.

సీ. కురులను దూపుటుంగుగ ముడ్వి జడయల్లి
కొనలయందున ఊలకుచ్చుగూర్చి
బొమలమధ్యను చుక్క బొట్టు నీటుగదిద్ది
చిటిపొటిసగల నన్నిటిధరించి

తేనెట్టఁబాలుఁగల్గిన చిన్ని చిన్ని జ
ల్లారుమొగ్గల నీలిచీరఁగట్టి
అడుగుల వెన్క జీరాడియాడెడు యట్లు
పసుపుపచ్చని మేలిముసుగువెట్టి

తే. గీ. ఎదుటికిం బోయి విభుఁడు ప్రేమైకదృష్టి
నొరసి తనుజూచునప్పుడెల్ల నొదిగిముడిగి
యున్నదప్పు డామె ముచ్చటలాడఁదొడఁగుఁ
జిన్నిచిన్నుల చిన్నారిచిలుకలాగు.

సీ. ఒక్కొకప్పుడు వ్రేలియుంగరంబుననున్న
పచ్చఛాయకు దృష్టిఁబట్టుకొనుచు
మఱియొకప్పుడు కంఠమాలలో నున్న
నీలాలకెంపుల నిమురుకొనుచు
వేఱొకప్పుడు గులాబిపూవుమోవిపై
చిఱునవ్వు తొలుకాడఁ జేసికొనుచు
ఇంకొకప్పుడు ప్రక్కకించుకించుకగ జా
ఱుపయ్యెదను సవరించుకొనుచు

తే. గీ. అప్పుడప్పుడు పున్నాగవినూత్నపుష్పమంపుఁ
జెమటమొగ్గలఁ గొనగోర జిదిమికొనుచు
సారెకొకతీరు మధురశృంగారలీల
నెంతయు గలంచుఁ దనజీవితేశు మనసు.

తే. గీ. జిలుగుఁ బయ్యెద వెలుఁగు కొంగేది చివుర
వ్రేళుల వినోదముగ మెలివేసికొనుచుఁ

జిఱునగవుతోడఁ బతిమోము తెఱఁగుగనుచు
నాకొక్కప్రదామె సర్వగర్వోత్కటలను.

తే. గీ. చలువపావడదాల్చి, యీనరిగవ్రాల
రైకధరియింపుమనియుందురా? యటంచు
నడిగి, పతిమోవిగదలించునంత నామె
దవ్వునకునేగి ముసిముసి నవ్వునవ్వె.

తే. గీ. తీసి నగలెల్ల మెయిబాయ తెల్లపట్టు
చీరకుఁ జేర్చి బంగారు నీలమోయు
విభునితో నామె యువవనవీధులందు
దిరుగునొయ్యారమును జూచితీరవలయు.

తే. గీ. పొడుపుకొండను బతినిల్వ పొంతనిల్చి
కురులతో నింద్రనీలాలగొడుగుపట్టి
మధురమధురంపుటూర్పుచామరమువీచి
నవ్యలావణ్యనీరాజనం బొసర్చు.

తే. గీ. చెంతఁబొంచున్న పతిరూపు చేతనున్న
గిలుకుటద్దంబునం దిలకించి యామె
చిఱునగవుతోడ మునిఁగుచేత గునియు
నామనోహరదృశ్య మెంత్రైనఁజేయు.

తే. గీ. మొలక నవ్వు మోవి నాట్యంబు నలుపునవుడు
చిదుమఁజాల్గాడు ప్రియురాలి చెక్కులందుఁ
బొడచుచిఱుగుంటలను ప్రేళ్ళ మొనలనొక్క
యూపునాతఁడు శృంగార ముట్టిపడఁగ.

తే. గీ. తనయులఁ దియ్యఁజూపులు మోహముదమ్మి గ్రమ్మి
వలపు లూరింపగా సమీపమున నిల్చి
చివురుఁ గెంగేలఁ బట్టి గోక్షీరపాత్ర
పెదవికందిచ్చెఁ బతికిఁ బ్రత్యుదయ మూఁడు.

తే. గీ. నిలువుటద్దంబులోఁ దననీడఁ జూడఁ
జిత్రమే లేనియటులుండి, జీవితేశు
కనుఁగన్నిటిలోఁ దననీడఁ జూచు
నాఁడెలుసర్వంబు గన్నులై యున్నయట్లు.

సీ. కలకలగా నవ్వుకన్నులు కన్నులం బెట్టి
లీల బాహాలఁ గంఠహారాలఁ జేయు
మిలమిలగా మెఱయుచు చెక్కిలి చెక్కిలికిఁ జేర్చి
పట్టి చేతిని మెడచుట్టుఁ జాచు
గలగలగా మెఱయు తళుక్కుల బెళుక్కులం దాల్చి
కొసరిమాటికి గుజగుజలు వోవు
జిలజిలగా దేనెచిప్పిలు మోవి మోవిపై
నిలిపి నిల్పిన మోహానిద్రఁ బుచ్చు

తే. గీ. పొడిపొడిగ రాలినవ్వు మైపూఁతతోడ
వడివడిగఁ బర్వు నిట్టూర్పువలపుతోడఁ
జలుచెమటతోడఁ బతిమీఁద శిరము వ్రాల్చి
కనుఁగన్నీరు చలువపన్నీరు రాల్చు.

తే. గీ. పాలనీటిగులాబి లేఁబైరగాలి
నించుక చలించునట్లు చిట్టించిమోము,

శితకటాక్షంబులఁ బికజిహ్మ చూపు
జాలయుబికనేని పతిని బ్రహ్మానందమును.

సీ. అలిగెడువేళ కాలాహిఫణాదల ధగ
ద్ధగఁ బ్రజ్వలించురత్నంబులగుచు
కనలెడివేళ మేఘచ్ఛన్నమైన నీట
బింబించు సాంధ్యరాగంబులగుచు
నవ్వెడివేళ నానందలీలాతరం
గారూఢమగు రాజహంసలగుచు
శ్రమఁజెందువేళ సుశ్యామలాభ్రముల మ
ధ్యగఁ దేలి గ్రాలు తారలగుచు

తే. గీ. సరసమాడెడునెడ నీలజలతరంగ
సంచలచ్చంద్రికాంచలాంశలములగుచు
మాటికొకసాటి నామెదృగ్ద్వంద్వదళముల
వెడలి జ్యోతిఃప్రభలు వెల్లివిరియుచుండు.

సీ. పండినకమ్మసంపంగిరేకులవంటి
మృదులాంగుళులు సారెఁ గదలుచుండ
పాలఁజెక్కెరవోలెఁ బంచమశ్రుతిలీన
మగుకంఠ మధురిమవ్యక్తంబుగాఁగ
కృతులయందొదుగుసంగతులు తీగలనుండి
జలజలరాలుపువ్వులఁబోల
శృంగారరసచైత్రశోభానిలములట్లు
వలపించుమధురభావములు పొదల

తే. గీ. కిన్నరను మీటి వివిధభంగికల నాడి
మురియు గానామృతంబును గ్రోలి గ్రోలి
యెంత సేపైన నాతఁ డొక్కింతయైనఁ
దనివి జెందఁడు తృషితచాతకము రీతి.

చ. చిగిరిచియున్న దేవొ వికసించినదేవొ మొలుంగ రాక జం
టగఁ జెనవైచి తేఁటిప్రకటానుదు పుష్పవితాన మేకహా
ళిగ నొకచాని పైఁ బ్రతిఫలించఁగఁ జేయుచు నొక్కఁ డెంతొ ము
ద్దగు నునుదీపముల్ బలె గను మనుకొంటిని వారలాల్మగల్.

సీ. జీవితోద్యానసంస్థితదృఢస్నేహంపుఁ
దీవ పూచినయట్టి పూవులనఁగ
దాంపత్యసుఖసముద్రమున నొండొంటితో
నాడు నుయ్యాలలూగు తరగలనఁగ
శృంగారవివిఁ జిత్రచిత్రభావపుఁ బల్ల
టీలు వైచెడు పావురాలనంగ
విశ్వసంతోషచంద్రికను స్వేచ్ఛావిహా
రంబానర్చెడు చకోరములనంగ

తే. గీ. ఒకరొకరిచేత వికసనముఁ బొంది యొక్క
రొకరియందున లీనమై యొక్కరొకరి
కున్నతిం గూర్చి దోర్లతిల్లి యొక్కవింత
యందమిచ్చిరి వారలానందమునకు.

తే. గీ. పింగిబంగరుచాయపైఁ జెంగలించు
చిటిపొటిమొయిళ్ల చిత్రవిచిత్రరూప

శితకటాక్షంబులఁ బరజిమ్మ రూపు
పొలయుచుఁ గనెను దలిని బ్రహ్మానందము ను.

సీ. అలిగెడువేళ కాలాహియూదల ధగ
ద్ధగఁ బ్రజ్వలించురత్నంబులగుచు
కనలెడివేళ మేఘచ్ఛన్నమై నీట
బింబించు సాంధ్యరాగంబులగుచు
నవ్వెడివేళ నానందలీలాకరం
గాయూధమగు రాజహంసలగుచు
క్రమఁజెందువేళ సుశ్యామలాభ్రముల నడి
ద్యుత్కగఁ దేలి కౌముదతారలగుచు

తే. గీ. సరసమాడెడు నడ నీలజలతరంగ
సంచలచ్చంద్రికాంచలాంశులగుచు
మాటిమాటికి నామె నృత్యాదలముల
వెడలి జ్యోతిఃప్రభలు వెల్లివిరియుచుండు.

సీ. పండినకమ్మసంపంగిరేకులవంటి
మృదులాంగుళులు సారెఁ గదలుచుండ
పాలఁజక్కెరవోలెఁ బంచమశ్రుతిలీన
మధుకంఠ మధురరుచ్యంబుగాఁగ
కృతులయందొదుగుసంగతులు తీగలుండి
జలజలరాలుపువ్వులఁబోల
శృంగారవనచైత్రశేషానిలములట్లు
వలపించుమధురభావములు పొదల

తే. గీ. తిన్మరమణీయాటి వివిధభంగికలనాఁడు
గుఱియుగానామృతంబును గ్రోలిగ్రోలి
మొంతకేకియు నాతఁ డాక్రాంతమైనఁ
దనివిజెందఁడు తృషితచాతకమురీతి.

చ. చిగిరిచియున్న దేవొ వికసించిన దేవొ గుబుఱుంగ రాక జం
టగఁ బెనవైచి తేఁజిప్రుచనాలను పుష్పితాప్త మేకహో
తగ నొకవానిపైఁ బ్రకిరపలించఁగఁ జేయుచు నొక్కఁ డెంతొ ము
ద్దుగ నుమదీపుబ్బు లలానమకుంచిత వారలాల్మగల్.

సీ. జీవితోద్యానసంస్థితదృఢస్నేహంపుఁ
దీవ పూచినయట్టి పూవులనఁగ
దాంపత్యసుఖసముద్రమున నానాఁటికిఁ
బొంగి యుబ్బెల్లలూగుతరగలనఁగ
శృంగారవిపినిఁ జిత్రవిచిత్రభావపుఁ బల్ల
టీలు వైచెడు పావురాలనంగ
నిత్యసంతోషచంద్రికను స్వేచ్ఛావిహా
రంబొనర్చెడు చకోరములనంగ

తే. గీ. ఒకరొకరివేఁక వికసనముఁబొంది యొక్క
రొకరియందున లీనమై యొక్కరొకరి
కున్నతింగూర్చి ద్యోతిల్లి యొక్కవింత
యందమిచ్చిరి వార లానందమునకు.

తే. గీ. రింగిబంగరుఛాయపైఁ జెంగలించు
చిటిపొటిమొయిళ్ల చిత్రవిచిత్రరాగ

సంఘటనలెల్ల నాశ్చర్యచకితదృష్టి
నవధరింతురు వారు సంధ్యాగమముల.

తే. గీ. అప్పుడప్పుడు వారు శాఖాశాఖాంతరాళ
నిర్గత స్వీయ శయన మందిర గవాక్ష
సన్నిహితచంద్రకిరణగుచ్ఛముల దెరలి
మినమినలఁ గ్రోలుచుందురు రసపిపాస.

చ. పొడిపిడుగులాడుచున్ గపురముంబలె మేల్ తెలుపుం బు
సుంగుకై
వడిసెలతాలియుంగలిగి పట్టువలెన్ మృదువై ఘృతంబులో
నుడికినటుల్ నిగన్నిగల నొప్పుచు నవ్వుచుపిండు పాలఁ గో
లడి నలిపెచ్చునన్ బరిమళించెడు కుంకుమపూరసాన్నమున్.

చ. చిలునవ్వుతోడ మెలినగిషీగలబంగరుపూలవెండిప
ళ్లెరమునసించి సుంతగదలింప ఘుమంఘుమయించు
జిహ్వపై
గరఁగెడుశాకముల్ రకరకంబులు చుట్టునమర్చి చేర పై
పొరలెడియాజ్యధారఁ దనివోవఁగ వడ్డనసేయునిచ్చలున్.

చ. అడుగులనొత్తుచున్ దములపాకుల వారికి తేసియుం గనం
బడుగ కళాత్రి సన్నవిరవంబునఁ జల్లగఁ బాటపాడి నె
య్యుఁడు సుఖనిద్రఁజెందనొకయూరగ శయ్యబరుండియామె రే
గడపఁగ మేల్కొనన్ మగనికన్నను మున్ దెలవారు
జామునన్.

ఉ. ఏయమగర్భమందు జనియించెనొ యామె, కృపారసంబుచే
నాయమచిత్తమెంతమృదువైనదియో, పువుబోటులలోనిశిం
బోయిడు నంతటంగలయుబూచినతీవల వంచియుగ్ర బువ్వుల్
గోయఁగఁజేయిరాక మరలున్ మునువచ్చినత్రోవనొక్కడన్.

సీ. వరుఁడింకొకనివంటివాఁడొకో! మనసిచ్చి
మాటాడు మన్మథమన్మథుండు
ఆడుబిడ్డల నెంతయుని మెచ్చుకొనవచ్చు
తాను గీచినగీటు దాటఁబోడు
ఉడిగంబువారలే యుగమువారో గాని
కొలువనెప్పుడు గాచుకొనియుండు
రనువత్సరంబు మాన్యక్షేత్రములయందు
బండు పంట తెలుంగు పాలపొంగు

తే. గీ. తావులకుఁ దావలంబైన పూవుతోట
నడుమ నొక దివ్యభవనంబు నన్నివాస
మారగింపగ వెండిబంగారుపాత్ర
లేమనఁగవచ్చు నామెయదృష్టరేఖ.

చ. ఇరువురుగూడి వేడుకమెయిన్ మతసాంఘికరాజకీయసం
స్కరణగుణాగుణావరణసాధనమార్గవిచారణాపర
స్పరవిజయాభిలాషనతిచాకచకిన్ మృదువాక్ప్రయోగముల్
వెలువడు కెల్లవారువిని విస్మయమొంద నొకొక్క పట్టునన్.

చ. నవయుగభారతప్రచలనంబు లనంతములైన విశ్వసూ
నవ పరిణామ లీలలు సనాతన వైదిక ధర్మ ప్రవృత్త్యవ

ప్రచురకర దాస్యజీవన పరస్పరవైర విఘూర్ణమాన హైం
దవమురత్నప్రష్ట శేఖరులుఁ దలిర్చ్యవచస్ఫురణఁ బ్రధానముల్.

ఉ. వర్ణవిభేదదోషపరివర్జిత దివ్యతపఃప్రభావ సం
పూర్ణ పురాతనార్యఋషిపుంగవ పుణ్యవనాంతరస్థలీ
వర్ణకుటీరవాస నిరుపద్రవ నిర్మల నిత్యజీవన
స్వర్ణయుగప్రసంగములు సల్పుదమో కొంతగూడి యుర్వరన్

'శారద' నుండి

సముద్ర వర్ణనము

మ. అరుణుండేగెను-కాలపూరుషునిచే నాకాశవీథీమునన్
మారదుర్గాకరదిక్సువర్ణమయసింహద్వార మూసియుఁదటన్
తెలుపంగాఁబడుచుండె-నింక వెడలుంగా రేరాణి భూలోక సం
చరణార్థంబని ప్రోగె నెల్లెడ నుదంచత్పక్షితూర్యధ్వనుల్.

మ. అలకల్ దిద్దుచు, రత్నకంబళము చాయం బాల్చు లేఁబచ్చికం
గలయం జాచుచుఁ, బూలతీగియుయ్యెఁ బైగా సారకే తెంచుచున్,
మెలమెల్లన్ మయిఁ ద్రాకుచున్, నవనవోన్మేషంబు
నాటించుచున్,
వలపింపన్ బసిపైరగాలి వనిలో వాహ్యాళిగావించుచున్.

మ. ఇరువంకంగలపూలపై ముసురుచున్, హేలాగతిన్ వానిపై
పొరపుప్పొళ్లొక చోటినుండియొక చోఁ బొందించుచున్, బువ్వుతే
నెరదాంపత్యసుఖానుభూతినటనాసంసక్తమై తేనెయో
గిరముం జారణసేయుభృంగపటలీగీతంబు లాలింపుచున్.

మ. అటులిట్లుల్ విహరించి, కొంతవడికా యారామకేళీసర
త్తటిఁ బాంథాళిపృథక్ సంతతుల చెంతం జేరి, తత్తాళసం
ఘటితాకాశ వినీలమేఘములు మింకన్ దృష్టిసారించుచుం
దటిలో శారదసౌదసిత్సురోకనాత్మవ్యక్తి నిశ్శంకతన్.

మ. ఎపుడిచ్చోటికి నేగుదెంచితి, కవీ! యీవత్సరంబైనఁ బ
ట్టపరీక్షన్ జయమొందు జాడ పొడగట్టించోచ్చెనే? చెన్నప
ట్టపువాసంబు సుఖప్రదంబగునె? యిష్టాగోష్ఠి సల్పే సము
ద్రపుఁదీరంబున సంభ్రమింపఁగ విని సంధ్యాకాలమందుత్తువే?

మ. అని ప్రశ్నింపఁగ నాతఁడీవిధము మద్వ్యాపారంబులన్ జేరినాఁ
డను పట్టంబుననుండి యీవిజయవాడన్ శారదా! కీర్తి సం
పదలేకుండ లిఖించినాఁడను పరీక్షాపత్ర పట్టాళ్య నా
కొఱకై దేహలితంబు వెల్వడెనొకా? నాగర్భంబునన్.

మ. అవశిష్టంబగు 'చెన్నపట్టణ' నివాసానందముం గూర్చి యిం
తవచింపంగఁ గడంగినన్ దనివిఁ జెందంబోను మే! అందునే
దొవికేదంబు నిమేషమున్ వదలమందున్ ద్రవ్యమున్ వేరివ
స్తువొకండుండిన హాయిమైఁ గడువవచ్చున్ జీవితంబంతయున్.

శా. సాయంకాల సముద్రతీరకృత సంచారంబునం గల్గు స్వ
ర్గీయానందము మాఱిగొంచు నవరాత్రిద్యోతమానారుణ
చ్ఛాయాకల్పిత చిత్రవర్ణయుత శశ్వన్నృత్య మూర్ఛచ్ఛటా
గేయాకర్ణనభాగ్యముం గనని వ్యక్తిం జూడఁబో మద్భువిన్.

శా. ఆయాపున్నమవేళ నేను సహాధ్యాయుండనై పోయి యా
తాయాతాబ్ధితరంగ పంక్త్యుపరి భాగా పూర్ణచంద్రాతప

ఛాయా సుందర సుప్రసన్న మధురస్వచ్ఛందలీలా విహా
రాయత్తంబగు దృష్టినుండును నిశీథాంతంబు పర్యంతమున్.

శా. నిండుంబున్నమచందువెన్నెలను వెండిగా దీర్చినట్లుండి యూరిం
డాంచుండాటు తరంగడోలికలలో నుయ్యాలలూగంగఁ జం
ద్రుం డబ్ధిం బ్రతిబింబరూపమున నెంతో నేత్రపర్వంబుగా
నుండుంగన్నుల నాడుచున్న యటులేయుండున్ మదిం
బాతినన్.

మ. త్వరితాన్యోన్యతరంగఘట్టనలచేతన్ మాటికిన్నానిపై
నురుగుల్ దేలి కదుళ్ళుగట్టి కనుపింపంగూడ్చు నచ్ఛోటిసా
గరనీరంబున మిన్కు-మిన్కు-మను రాకాచంద్రచంద్రాతప
స్ఫురణంబున్ దలపించినన్ బులకరించున్ దేహ మత్యంతమున్.

'సతీస్మృతి' నుండి

శా. నాఁడేకాదు భవద్వియోగ మిపుడైనన్ జ్ఞప్తికిం బాతినన్
నాడీమండలమెల్ల బగ్గుమనిమండంజొచ్చుఁ బ్రాణంబుల
ల్లాడన్ సాగుఁ గుఠారధారఁ దలత్రయ్యున్ వేసినట్లుండు నీ
లేదున్ లోకము లస్తమించినవిధంబే తోచుఁ జిత్తంబునన్.

మ. సతియున్ దివ్యసువర్ణపక్షముల విస్తారంబుగ ద్రింప నా
యతమై నాదమనోవిహంగ మిదె యూహాకాశవీథీసము
ద్గతమయ్యెన్ దురదృష్టవాతహతి భంగంబందునో, లేక సం
తత చింతాపరిపాకశక్తిఁ గృతకృత్యంబౌనో, ప్రాణేశ్వరీ!

మ. నమవంచింతునుగాని పాడునరజన్మంబిచ్చి దైవంబు నిం
టను బాలింగఁ బుట్టిపిట్టినయిదున్నఁగా నాబిహాః ప్రాణముం
డినలోకంబున కప్పైనే నగిరిపోన దెన్నడో! యింక బా
తీసయీవ్యర్థపుజీవనంబును నదారిక యాత్రసాగింతునే.

మ. జడమై నిర్వికృతిఁ జహింపునొక పాషాణంబునై యున్న చో
నడలంబోదు న నేనసతీమరణదుఃఖాఘాతపాతవ్యధఁ
బడి యీరీతి దినక్రమక్రమమితస్నానాన్నపానుండనై
కడకష్టపుదినానిశాయుగవిభాగజ్ఞానశూన్యుండనై.

శా. ఉన్నట్లుండి మనంబొక్కొకతఱి యెడ విద్యుద్వేగమాచుండు నీ
సాన్నిధ్యంబున కేగుదెంచుటకునై స్వర్గంబునందైన నీ
వున్నావో మఱి లేవో యంచునటుపై నుయ్యాలలాగూగు ని
ర్భిన్నంబై నొకవేళ నొక్కపుడు నిర్వేదంబుఁజెందుఁ గా సఖీ!

మ. మెడపైకత్తి యెత్తనొకప్పుడు శరస్నేహంబులంగాంచి నీ
పొడ నేమె నటిగించునే నెయుదని నే బుద్ధీంద్రియక్షోభతో
నడుగఁ జాచెద మెన్నొ చుక్కల ననంతాకాశమందైన నా
కడదని చక్కని చుక్కఁగాననుమ సంజ్ఞఁ దెల్లవో పుఁ గా సఖీ!

మ. కలకాలంబిట నట్టిగట్టుకొని యీగంబోనుగా, నేటికిఁ
నలకల్ మద్దాదగుకట్టుచుండెగద, ప్రాణంబింక నీకళ్ళముం
గలగాఁ జల్లఁగ దాటిపోవగలభాగ్యంబెప్పుడో, యంచు నీ
వలనాఁదూరక యన్నయప్పలు కెనత్యంబయ్యె నాత్మేశ్వరీ!

మ. తెలుపంబోలని యీహ్యదంతర దహ త్రైవాగ్రిహోత్రంబు కాం
తిలఁ జేయం దదమంత్రమిప్పుడు చితాగ్నిజ్వాలయే కాని నం
తలుమం జింతలు నుంత కానఁగ తథ్యం బుష్ణము ష్షైనశీ
తలమన్ వాక్యగతార్థ మిప్పటికి బోధంబయ్యె నాత్మేశ్వరీ.

మ. నిజదేహమ్ములఁజూచు సంతతఁ, జితాగ్నిజ్వాలికామాలి కాం
తరత త్రంబానరించి నిరసుమువర్ణంబుం దెసన్ బొందుచుం
దరతేజంబుహరించి దైవము, శ్మశానక్షోణిలోనిల్పె నా
కార్యకైబూది, హరించెనాయువనియుం గోరంతలేకుండగన్.

సీ. జ్వలితమై యున్నచితానలానే భూదేవి
యుదయ యెంద నేడిమునిఁగిపోయె
అగ్నికీలలలోనియానికివారె దివ్య
తేజయయ్యెను దివస్త్రీవధూటి
మండుమంటలఁడంగు కుండునిప్పులు సంజ
గగనశ్మశానభాగమునఁగ్రాలె
నిప్పువై పైగప్పు నిప్పుడు వెలిబూది
వలువపైనంజనైవ సఁగవిన్న

తే. గీ. ప్రియసఖి! మన ప్రేమజీవితము వలెనె
ముడివడిదొమారాధుసందెయు, మునిగిపోయె
సంధ్యకారతమూలలో కాంతరమున
సఖిలలోకము, నేశోకమందవలెనె.

తే. గీ. ఎఱుఁగవిమనోవ్యథయెకాని యెంతొకాల
మటుల జ్యోతిః ప్రభలతోడ నక్షిగోళ
మేఘములఁ జూపుమెఱపుల మెఱయుమిఁదే
మరణనిర్ఘాతపాతంబు జరుగకున్నె.

సీ. అధిక ప్రయాసజనాన్వేషితమందమం
దాంత్యకాలని వేదనాక్షరములు
పరివేదనామయపూర్వపశ్చాత్ప్రధారావి
లోలశోకాతురావలోకనములు
జ్వరతీవ్రతీవ్రతాత్వరమాణహృద్యంత్ర
చరమనాడీమహాకాత్ స్తంభనములు
ఇహానిరాశానిస్పృహైక సూచకముఖ
చంద్రాస్తమయతిరశ్చాలనములు

తే. గీ. వివశఘటనావిభిన్నవిభిన్నమైన
నాహృదయదర్పణమున ననంతములుగఁ
బ్రతిఫలించుచునావరించు ప్రళయతాండ
వార్భటి భయంకరాతిభయంకరంబు.

మ. అతిశీఘ్రంబుగన స్తమించె నొకసంధ్యాకాలపుంజుక్కకుం
బ్రతిమైకన్నులపండువైన మనదాంపత్యంబు, కానీ భవ
త్ప్రతిసద్వైహారయల్లనూడిపడిపోవంజేసి నీయట్లు భి
న్నత లేకుండుననంతమందెప్పుడు లీనంబౌదునాత్మేశ్వరీ!

మ. కడుపుండెటిమ నాథమైనయుపరాగంబేకమై మాటికిన్
విషప్రత్యుగ్రశకలంబునందుఁ బ్రతిబింబింపంగ శంతానము

న్నెడకుఁ గా నామొదటి స్త్రీగోళముల నిబిట్టులం ద్రిప్పిమా
చెడునీయాకడనారిమా సెనుమంకఁగా నేటిపర్యంతముల్.

మ. మరణానంతరమందు నింక నొకజన్మం బెత్తితో! మావయిన్
మతినీకుంగల ప్రేమపుం బెలువెలుంగా మాయక్కనే యొప్పుచున్
విరుగఁ జొచ్చితో! శోకయామామోలితో నేనివ్వనుండితో!
పరలోకంబున జేరితో! తెలియు త్రోవం బాపుమా త్మేశ్వరీ!

మ. మరిపెంపుంబసిబిడ్డలన్ విడిచి, నీమూలంబునన్ సాగు కా
పురము ధ్యానమునర్చి, యాదినమునన్ బోలేక పోలేక తి
వరమా వేదననుండి యూరుగములతో భాషించి, మేకోరికా నా
కెఱుఁగం జేసితి నానెనులకునే యేనాటి కాత్మేశ్వరీ!

తే. గీ. తత్తదుచితంబులైన వర్తనలవలన
బాల్యమునునుండి పెనుపంగఁబడినమొదలె
నాకునీకిప్పుడడ్డమై నడుమ నిలిచె
నింతకన్నఁ గృతఘ్నత్వ మెందుఁ గలదొ!

శా. ఆకాలంబుగతించె, నాసుఖమదృశ్యంబయ్యె, నా ప్రేమపుం
జోకల్ పోకలు దృగ్విలాసనటనల్ శూలాయమానంబులై
తాకన్ జొచ్చె, క్షణక్షణంబు హృదయాంతర్నాళజాలంబు లె
ట్లాకంపించుచునున్నవో యెఱుఁగవా, హా నామనోవల్లభా!

శా. శోకాఘాతవిపర్యయస్థితిని సంశూన్యంబుగాఁ దోఁచు నీ
లోకంబందున నేమి ప్రాపుగొన నాలోచింతునో గాని ఛా
యాకారంబుగ వచ్చి మృత్యువు సమాహ్వానంబుఁ గావించ న
స్తోకంబెట్టిదొ డెందమి నస్థిగతకాయంబెంత హేయంబొకో!

కుడిచనుబాలు ద్రావు పసికూనను వానియనుంగుఁదల్లి తా
నెడమకుఁద్రిప్పి చన్గుడువనిచ్చుడునంతటిలోన బిడ్డ యే
డ్పుడుపునఁబోవవెట్టుఁ బ్రతిప్రాణియునట్టులె యీప్రపంచమున్
విడి పరమేగునానదుమ వేదనపాలగుఁగాదె, ప్రేయసీ !

చ. నడి నాకాగమనంబుచేఁగలుగు నానారూపపుంజీలికల్
పిదపన్ గల్పినయూనవాలయినఁ గన్పింపంగఁబోవని పా
ఱుదలంబోలి సమష్టిలోఁబొడము వేఱుంబాటులన్ దిద్దిరా
కట్టడకున్ సంస్కృతినిర్వహించితివి లోకంబెన్న నాత్మేశ్వరీ!

తే. ఆడుకొనునీడున వివాహ మాడినాము
కౌమరుఁ బ్రాయంబునం గవగూడినాము
విహారానందమును చూఱలాడినాము
విధివశంబున నీనాఁడువీడినాము.

తే. సరళముఁ బ్రశాంతమును సుప్రసాదమధుర
తరమైన నాటిజీవితాచరణమెల్లఁ
బరమవిస్మృవాజేఁ బటాపంచలయ్యె
క్షారసమ్మిశ్రితంబైన క్షీరమట్లు.

తే. కలువనో! లేక చక్రవాకమునో! గాక
కటకటా! మానవుఁడనైన కారణమునఁ
బవలులున్ రేలు నేనొక్కబగిదిగాఁగఁ
గ్రాగవలసెను నీవియోగవ్యథాగ్ని.

తే. పదపదవినిస్రుతంబగు ప్రాణధార
దినదినము నాకు నవనవోత్తేజమొసఁగఁ
బలుకరించెదు నాప్రాణపదము లేని
పాడులోకాన నేనేల బ్రదుకవలయు.

తే. గీ. అడుగులటయనంగ నడుపులటయనఁ జిరాకు,
అడుగడుగునందు బ్రహ్మాండమగు పరాకు,
నాకు దుష్ప్రాపకంబగులోకమునకు
నేమిసంబంధమో! ఉండుండుకోరకా!

చ. అది మనమారహస్యనిలయంబుననుండి పరస్పరంబుగా
హృదయము లంకితంబొనరించినపుణ్యదినమ్ము, నాటి సి
మ్మృదుతరముగ్ధమోహనశరీరముఁ, జల్లనినీగులాబిపూఁ
బెదవులమీఁదితేనగవువెన్నెలవన్నెలలోచునేల్లెడన్.

చ. ఎదురుగనుండియొక్కయెడ నిర్వ్యవమున్ బెదవుల్ చలింపకే
మదిమదిమాటలాడ మనమధ్యనెమధ్యన చూపుచూపుతం
బదిలపడంగ నాడుగడుపంబడియుండినపుణ్యకాలమే
మెదలెడికన్నులందెపుడు మేల్పొనిపన్ నిమరించుచుండినన్.

చ. మెలినిదుకొన్నపాదముల మెత్తదయిన్ నగమొత్తిగిల్లి చె
క్కిలి యుఱువేలమోపి కనుగీటుననే కడునీటు జూపి న
న్వ్వాలయగఁజేసిన న్వలచియున్ వలపించినయట్టి నాటియా
పాలకువవాతెనంతన చివురుక్కమమున్ హృదయంబు
సర్వమున్.

మ. ఒడియందుండినయట్టి మల్లెపువ్వులందొక్కొక్కటిం దీసి పా
ల్గడయుల్లించుకొనంగఁ దల్లికిదు వేళన్ దచ్చునన్ గాంచి పొ
ల్పడగా నిల్వఁగ బాయివోక మునిగాళ్ళన్ నిల్చునా నాటి సి
గ్గడుచుఁ బ్రాయపుఁ జిన్నినాకనులకున్ బ్రత్యక్షమౌగావుతన్.

చ. మనసులు మాటలుం గ్రియలు మర్మము లేకముఖంబుగాగ వి
చ్చునిమనుకోరికల్ విసవిసన్ మసలన్ మును చూచి
గొన్న ప్రి
యుని సుఖపారణంబు హృదయప్రతిబింబితమయ్యె దర్పణం
బునఁ బ్రతిబింబితంబయిన మోహనదివ్యధనంబుచాడ్పునన్.

తే. గీ. సహజకోమలమైన పుష్పంబెగాక
కఠినశిలయందు నందమై క్రాలునట్లు
హాసమేగాక నీయాగ్రహంబు సైత
మమృతధారాభిషేచనం బాచరించె.

తే. గీ. ఎదనెదం గదియించుచు నిమిడియిమిడి
యొకరికౌగింటనొకర మట్లున్ననాటి
ప్రణయబంధంబు నాకునిప్పటికిఁ గాదు
మఱపునకు రాదు వేయిజన్మములకైన.

తే. గీ. ఒకటనేకాంతముననుండి యొకరినొకర
మతిమృదులమైన పరిహాస మాడుకొనుచు
లోతెఱుంగని నవ్వులలోన మునిగి
తేలుటా నాటితోడనె తీఱిపోయె.

సీ. ఉదయంబునుండియు నొక్కొక మహాయుగముగా
గడియయుంగడె తిరుగంబడంగ
మధ్యాహ్నమై సూర్యమండలం బటుప్రాలఁ
హావుచో హృదయ ముప్పొంగిపోవ
వికచపుష్పము నభోవీధిగా నీసఖ్య
మునకై నాప్రాణ మున్ముఖముగాఁగ
ఎల్లరక్తప్రవాహికలు నీక్రేవకే
నముఁగాని పోవుసేవను వహించ

తే. గీ. పవలుపవలెల్లఁ బ్రణయనిశ్వాసభరము
లైననిశ్వాసములతోడ నల్లనాఁడు
నలిపియుండిన యానానిశానిరీక్ష
ఇపుడు నాప్రేమ కగ్నిపరీక్షయయ్యె.

తే. గీ. కెలనికిం జేరి కేలికింగేలు సేర్చి
సృష్టిగూర్చి సివౌనరించునాటి
సరసచర్చాపటీరచర్చామచర్చి
ఆత్మకు దహద్దహద్దహనార్చి యయ్యె.

సీ. ఒకటిరెండుగమాత్రముండి మోమున నాతి
యాలనిచినుకు ముత్యాలతోడ
నాకకొన్ని చిఱుతగాలికిరేగఁ దడినంటు
కానకొన్ని చిన్నిముంగురులతోడఁ

తడిపొడిపారిజాతపువన్నె రైకపై
పన్నిటిపువ్వువన్నె పైటతోడ
అడుగుదమ్ములమీఁది కెంజాయ చీరకు
చిప్పిల్లదిద్దెడిచిగురుఁ బ్రేళ్ళతోడ

తే. గీ. వడివడిగ నాఁడు దొలకరివానలోనఁ
బరుగిడుచు నింటిలోఁ జొరంబడినయట్టి
నీమధురరూపరేఖ కన్పించినట్లె
తలఁచి మది యిప్పు డూరక తత్తరించు.

సీ. సన్నజాజులసువాసనతోడి చినుకుము
త్యాలతొలక్కరిమొలకగాలికన్నఁ
పడమక్కనుండి వెల్వడుతావిఠీవితోఁ
దేలియాడెడి పైరగాలికన్న
గోవదవ్వాదిభుగ్గురుభుగ్గురులతోడఁ
గలిసిపోయిన వలిగాలికన్నఁ
బచ్చగోరంటపుష్పపరిమళంబుతో
జతగొన్న మలయమారుతముకన్న

తే.గీ. మధురమధురంబు, మంజులమంజులంబు,
ముగ్ధముగ్ధంబు, మోహనమోహనంబు,
నీసురభిళాలిమృదులనిశ్వాసపవన
మకట ఛాయామయస్వప్నమయ్యె నేఁడు.

సీ. వెనుకకుంజనుచు నొడ్డున సముద్రంబు ని
ర్మించుచుండెడునట్టి మెట్లమాడ్కిఁ
విసరి గాలిదుమార మినుకతిన్నియలయం
దున నమర్చుచునుండు నొక్కలట్టి
లోకవిధంబగుమీనునొడలిపై మిలమిలఁగ
మెఱసిపోయెడునట్టి పొరలకరణి
నపుడప్పు డాకసంబందుఁదోచు నలంతి
యలఁతిమబ్బులలోని యఱలపోల్కిఁ

తే. గీ. గనులు రెండైనఁ జూపు నొక్కటిగఁ జేసి
హృదయముఁ గలంచుచుండు నీయుదరవళుల
వంటసుంకింప నీవింతనంత నొడుగు
కృత్యమునకును నాకును దీఱ ఋణము.

సీ. కనుఁజిన్నిమబ్బు లొక్కటియు నొక్కటిగూడి
యపుడప్పుడే యవలవలఁ జనుట
సంజయందలి యపరంజిచాయలు పోయి
కటికచీకటి దెసల్ గ్రమ్ముకొనుట
మినుకుమినుకను నభంబున మింటితారకల్
ననుఁజూచి ముసిముసినవ్వు నవ్వుట
అల్లనల్లనఁ బ్రభాతాయాతవాయువుల్
చెవిచెంత గుజగుజల్ సేయుచుంట

తే. గీ. కనుగొనుకొలంది మనవిరాగంబెగాక,
నాప్రకృతజీవితమును లోకప్రకృతియు

నా సహోదర మిత్రానునయము లెల్ల
నుల్లమునఁ దట్టు నచ్చుపం దొత్తినట్లు !

తే. గీ. చితిపయిం బెట్టి నిన్ను భస్మీకరించు
ఘోరదృశ్యంబు నా జీవకోశమం దె
జీవితేశ్వరి ! యిఁక నెంత శీఘ్రముగతిని
చేరవత్తునొ నీవె వీక్షింతుగాత !

'రామాయణము' నుండి

సీ. అది చిన్నిచిన్ని ముత్యాలు ముత్యాలుగా
నెలమేటిలో నీరు చిలుకుచోటు
ఆ చిన్ని నీటిముత్యము ముత్యమును ముద్దు
లొలుకు నా సమయ మరుణోదయంబు
ఆ స్వర్ణసూర్యోదయంబు పర్వతపర్వ
తాంతరాంతర భూరుహాంచలముల
నా యంచలములపై నాడు ఛాయాపుణ్య
మహాహా! యెంతటి హృదయంగమంబు!

తే. గీ. ఆ యకృత్రిమ రామణీయక వినూత్న
రత్నకాంతిప్రవాహనీరాజనమున
రాజిలుచునున్న యతఁడె శ్రీరామమూర్తి
జలధరశ్యామసుందరచక్రవర్తి !

సీ. ఆవిశ్వమోహనం బగు పరబ్రహ్మంబె
జానకీహృదయపంజరశుకంబు
ఆపరంజ్యోతియే యల్లరాఘవపర
బ్రహ్మజీవనసుప్రభాతగీతి
పతిరాఘవుండట్లు ప్రత్యక్షమైనట్టి
జనకునిపూర్వపూజాఫలంబొ
సతిజానకియునట్లె జనకరాజమహర్షి
శాంతిభూమీరుహచ్ఛాయ యయ్యెఁ

తే. గీ. పురుషులం దట్టి శ్యామసుందరునిఁగాని
స్త్రీలయం దట్టి సౌందర్యతిలకఁగాని
పతిసతుల నట్టి పుణ్యదంపతులఁగాని
కనివిని యెఱుంగ మెందు నేకాలమందు.

సీ. మాణిక్యముగ విశ్వమాతృగర్భమునుండి
యావిర్భవిలిన ప్రత్యక్షలక్ష్మి
చందనాంకురముగా జనకరాజమహర్షి
సాకికొన్నట్టి కన్యాకుమారి
జాబిలివగ రామచంద్రమందారంబు
నాశ్రయించిన తదాయత్తచిత్త
తోడునీడగ భర్తతో ఘోరకాంతార
మనుగమించిన ప్రణయప్రపూర్ణ

తే. గీ. ధరణిజనయిత్రి తరుసహోదరు లొసంగు
కేగురుంగుంకుమము నారచీరదాల్చి

చూచితే ! సీత చక్కనిచుక్కలీల
నెటులనిల్చెనో తనజీవితేశు వ్రాల !

సీ. వరసినంతనఁ బ్రాణవాయు వాఘ్రాణింపఁ
పారణంబొనరింప ఫలరసంబు
తీర్థమాడంగ నదీప్రవాహజలంబు
వస్త్రంబుగ ధరింప వల్కలంబు
జపతపంబులదీర్ప సాంద్రవృక్షచ్ఛాయ
లట నధిష్ఠింపఁ గృష్ణాజినంబు
ఆనంద మొంద నాత్మానుసంధానంబు
విశ్రమింప స్వయంకృతాశ్రమంబు

తే. గీ. దవ్వొలింతంగఁ బచ్చకప్రంపుటనఁటి
యూకఁబాకను లేఁజివురాకుఁబాన్పు
కలదె! లక్ష్మణ! స్వర్గలోకముననైనఁ
బావనం బీమహారణ్య జీవనంబు.

సీ. దళుచినరత్నకంబళము లట్లలరారు
సెలయేటిగట్ల పచ్చికబయళ్ళు
గోగణంబుల మేపుకొనుచు నాలాపించు
విప్రబాలుర సామవేదగీతి
ప్రతిఋషీశ్వర కుటీరంబు వెల్వడివచ్చు
వైశ్వదేవసుగంధవాయులహరి
ఫలభారమూని చూపఱకు నమ్రత్వంబు
బోధింప వ్రాలిన భూరుహములు

తే. గీ. ఆశ్రమమహీరుహంబుల కవలియవలి
యపరసంధ్యాసువర్ణ సూర్యాస్తమయము
నామహీరుహామందమందానిలముల
హాయి యలవడు నెంతపుణ్యమున వత్స!

సీ. ఫలవృక్షముల మధ్యభాగమం దొక్కొక్క
యతికి నొక్కొక్క పుణ్యాశ్రమంబు
ఆశ్రమాశ్రమమునం దఖిలవిద్యాబోధ
కొరకునై యొక్కొక్క గురుకులంబు
గురుకులంబులఁ జుట్టుకొని యున్నకుండ నీ
వారంబునందు కేదారకములు
కేదారకములలోఁ గ్రిందరాలినయట్టి
కొలుచు భక్షించు కీసంతకోటి

తే. గీ. ప్రతిశకుంతము సాయంప్రభాతములను
దినదినముఁ బాడుతీయని తేనెగీతి
గీతిగీతియు శబ్దించుగిరులదరుల
రమ్యగంభీర మిమ్మహారణ్యభూమి.

ఒ క క న్య

ఉ. చెదరదు సిగ్గుచిన్నె యొకచిన్నమునుఁగా, నును నును
పూచి పూ
యదు తొలిజవ్వనంపుఁబడియాఁటదవన్నె లసించుప్రాంత, ని
ల్వదు చిత్రాకుమోవి సవిలాసముగా దరహాసలక్ష్మి, నిం
డదు మఱినిండి యింకఁ బదునాల్గవవత్సరమేని లీలకుఁగా.

సీ. పాదము చునంతలో నడఁగిపోవును పొంగియుఁ బొంగకుండు తే
మొదదను దొరకోరిక లనేకము తప్పుటెక్కు డిప్పుడి
ష్టాడె యుదయంబునుండి విడిపోవుచుఁబోవుచునుండు
నుంచున్కి
వడి మనలీల బాల్య మెడ బాయుచుఁ బాయుచునుండె
దేహమున.

ఉ. పాలవలెన్ ప్రవర్తిలెడి బాల్యము వచ్చునికోరిక ఁజేసి కా
లోలును పొంగి తోడుకొనఁ బోవుచునున్నది నేఁడు కీలపుం
జాలము తక్రధార వికఁ జల్లగఁ జేతికుజవ్వనంపు మ
త్తేలిని గారవుందలకమిఁగడ మవ్వనికిన్ లభించునో!

ఒక సాధ్వి

ఉ. ఆలి మెఱుంగుము త్రియము లాత్మజులెల్లరు గూడ, నీజహిః
ప్రాణము ప్రాణవల్లభుఁడు ప్రాజ్ఞశిరోమణి దీనబాంధవ
త్రాణపరాయణుండు మధురస్మితపూర్వకభాషి యున్నరూ
ద్యానమనోజ్ఞకల్పకము, ధన్యవు పుణ్యవతీసతీమణీ!

ఉ. నీ వెఱుఁగంగలేవు జననీ! భవదక్షులనుండి వచ్చు నా
పావనశీతలామృత శుభప్రభచే ద్విగుణీకృతప్రభన్
నీవిభుజీవజీవమణి నిత్యము దుర్దశలం గలంగు ద
ర్జీవుల రేయిచీకటులఁ జిమ్మును పుణ్యవతీసతీమణీ.

ఉ. మేమనివచ్చు పట్టముకొ మిత్రునికో యొకపూట నింట గం
గామృతమిచ్చు నంతకె బయల్పడుచుందుము దీనబాంధవ
స్తోమము రాకకై మొదరుచువాచెద కీరలు తల్లిదండ్రులే
నోములు నోచి మిమ్ములఁగనుంగొనిరో కడుపుణ్యదంపతుల్.

ఒ క శి శు వు

సీ. ఈరెండలోని వన్నెరపువ్వుకన్న
దివ్యమైన శరీరదీప్తినొసఁగి
పండువెన్నెలలోని ప్రసవాసముకన్నఁ
జల్లనైన వచఃప్రచార మొసఁగి
వియదభ్రములలోని విద్యుల్లతలకన్న
సొబగైన చుఱుకువాల్చూపు లొసఁగి
మాలతీవనిలోని మలయానిలముకన్న
వాసించునంత పేర్వాసి యొసఁగి

తే. గీ. చిరతరాయుష్యమొసఁగి ప్రాచీనహైంద
వార్యఋషికులసంప్రదాయానుకూల
జీవనసుఖంబొసంగి సుశ్రీ యొసంగి
బాలు రక్షించుగావుత ప్రకృతిమాత.

సీ. మహిళసాధ్వీమణీమాణిక్యదర్పణ
స్వచ్ఛమానసవృత్తి స్త్రైన్యమిచ్చి
విశ్వవిశ్వంభరావీరవీరాంగనా
నిర్ణిద్రచరితల నిద్రబుచ్చి

భరతధాత్రీశ్వరీవరసుమంగళగీతి
కాళీరవంబుచే మేలుకొలిపి
ప్రాక్తనార్షమతప్రవృత్తినామోచ్చార
ణంబుచే నుచ్చారణంబు గఱపి

తే. గీ. సహజమగుప్రేమ నమృతహస్తముల చేతఁ
బెనుచుకొనుఁ డింక మాభరతపెద్దివంశ
మౌక్తికంబైన మాయాకుమారుఁ బాలు
నన్నపూర్ణాహనామదాఖ్యాతులార !

సీ. ఆఁకొన్నయపుడు నీవారగించెడునట్టి
మాతృదుగ్ధముకన్న మధురమగుచు
కడుపునిండినమీఁదఁ గనులమీఁదికివచ్చు
నిదురకన్నను జాల మృదులమగుచు
నిదురమేల్కొనగ సందిటఁబట్టి యాడించు
జననిహస్తముకన్నఁ జలువయగుచు
ఆడించునప్పుడు నీయలఁతిబుగ్గల నిల్చు
నెలనవ్వుకన్న నిష్కలుషమగుచు

తే. గీ. జిలుగుఁజిలుగుంజిలుకు నీదుచిన్నిమోవి
చిగురునందుండి వెలికి విచ్చేయు టింక
నెపుడెపుడొయంచు బంధుల మెల్లవార
మెదురెదురుచూచుచుంటి మాయాకుమార !

కవి

ఉ. జీవులనెల్ల దేవుఁడె సృజించెనొ నీవె సృజించియుంటివో
దేవునిఁ దద్రహస్యమెటు తెలదుగాని యిదేమి న్యాయమో
యీ! వచియింపుచుంటివి కవీ! పదునాలుగుగా జగంబు తె
ట్టీనాకదండవే యెఱిగి తెండుల కిట్టియభూతకల్పనల్.

చ. ఇలఁగల యెల్లమంచితనమే పరమేశ్వరుఁడన్న దానిచేఁ
గలుగుసుఖంబె స్వర్గ మది కానిదియే నరకంబు ప్రాణముల్
వెడలకపూర్వమే యనుభవించును వానిని జీవి భూమిలోఁ
గలిసినమీఁద స్వర్గనరకంబులు జీవి కెటుల్ ఘటిల్లెడున్.

ఉ. మేమునునీవు మానవులమేగద! యొకఁడవీవుమాత్రమే
భూమినివీడి పైకెగిరిపోవవుగా! యొకవేళఁబోవ నీ
భూమికిరావుగా తిరిగి బూటకముల్ వచియించి యింతహం
గామయొనర్ప నేమియసిఘాతము పైఁబడనీకునో కవీ.

మ. పరలోకంబున దైవమున్నదను విశ్వాసంబుఁబోఁదోలి యీ
నరుఁడే దైవమటంచుఁ దోడినయలన్ నమ్మించి దైవంబునే
నరసంతానమొనర్చినావు కదకున్ రామాయణంబందు నీ
చరితంబంతయునుం జిదంబరరహస్యంబాయె నోయీకవీ!

శా. ఆదిన్ బింబమై నరప్రకృతిలో నామీఁద శబ్దార్థమ
ర్యాదన్ వర్తిలి తన్నరప్రకృతినే యంతర్ద్వమేవాహమై
యీదైవంబు క్రమంబుగాఁ బ్రకృతిపాదాక్రాంతమైపోయె నీ
సోదర్యుండగుమానవున్ బ్రకృతిరాజుం జేయు మోయీకవీ!

సంజయరాయబారము నుండి

ధర్మజునకు ధృతరాష్ట్రుని సందేశము

మ. తనయుల్ నా యెడ భక్తియుంచు నొకయంధత్వంబు ప్రాపించినన్
జనుషాంధత్వము నెగణింపక కులాచారంబు శాస్త్రంబు నొ
ప్పనిరాజ్యార్హత గట్టిపెట్టి నది సైపన్ రానిదే యయ్యెఁ ద
ప్పనిదై పోయెను నాకు సోదరుని నిర్బంధంబె మించెన్ సుమా.

మ. వెనుకన్ ముందును జూడఁజూడ కిటు గావింపంగ వల్దంచు నే
త్తిని నేర్పట్టుక చెప్పి చెప్పి విసువెత్తెన్ నాకుఁ దానేమొ మం
చిన కాలంబును వెళ్ళదీసికొని యోర్జన్ జేసి తులందెచ్చి పె
ట్టిన రాజ్యార్హత యన్నదే యెసరు పెట్టెన్ గొంప కీనాటికిన్.

విడకద్దాని నెపట్టి యెల్లపుడుతా వ్రేలాడుచున్నాఁడు నా
కొడుకా కొమ్ములు దెచ్చిపెట్టినది మీకున్ దండ్రియున్ నాకుఁ ద
మ్ముఁడునైయుండిన పాండురాజెయను మోమాటంబు కేనైన నే
నడిరాకుండెఁ గులంబుగావ మనదే సర్వంబు భారంబికన్.

ఎటులీవిచ్చితి వర్ధరాజ్యమును నాదే కాదె రాజ్యం బెటో
యటు లే పుణ్యముచేతనో తిరిగి సంప్రాప్తించినన్ మానవి
ప్పుటికా మాధ్యము వాడి సూది మొనమోపంబడ్డ మాత్రంబె యి
చ్చుట కేనొల్లనటంచు మాటికెదిరించున్ బల్కునీరీతిగన్.

మ. ఈపరాజై కొడుకుండ రాజనగ నేదో నామమాత్రంబె పౌ
రవవంశీయులయానుపూర్వక చరిత్రంబట్టి యేకాలమం
దెవరుగా రాజ్యము పాలుపంచుకొనినట్లే లేదు తత్పాలనా
వ్యవహారంబొక పెద్దవారలకుటుంబంబందె వర్తించెడిన్.

శా. నీకారీతిని సంక్రమించినది కానీ గ్రుడ్డివీవౌటచే
నీకుగా మారుగ రాజ్యమేలవలసె నీతమ్ముండౌ నేమి నీ
దేకాదే? యధికారమంతయును నట్లే కానిచో నేను రా
జేకాకుండు నిఁకేల పాండవులకై యేభాగమీయంగ వలెన్.

Bharathi Press, Tenali. P. I. C. 36. 25—9—45—2000

తెనాలి, జాకోబిన పబ్లిషర్సువారి పుస్తకములు

గీతాపారాయణం	1- 0-0
ఆదర్శ శిఖరాలు	1- 0-0
పరిపత్రనం	1- 0-0
ప్రపంచకథలు I భా	0-12-0
సావిత్రమ్మగారి సంధ్యారాగం	1- 0-0
సూతపురాణం I భా	1- 8-0
Do II భా	1- 8-0
Do III భా	1- 0-0
ధూర్త మానవా !	0- 8-0
వివాహ విధి	0- 4-0
కుప్పుస్వామి శతకం	0- 8-0
సూతాశ్రమ గీతాలు	0- 8-0
దేవుని జీవితం	1- 0-0
కావ్యజగత్తు	1- 0-0
దేశం ఏమయ్యేటట్లు	0-12-0